**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 01 ఆగష్టు, 2025.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం: నర్సీపట్నం బ్రిటీషు సమాధుల చారిత్రక స్థల దురాక్రమణలను తొలగించి, స్వాతంత్ర్య పోరాట చిహ్నంగా అభివృద్ధి చేయాలని కోరుతూ...**

**అయ్యా!**

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాల్టీ పరిధిలో అల్లూరి సీతారామరాజు వీరోచిత పోరాట స్ఫూర్తికి ప్రతిబింబాలుగా నిలిచిన సర్వే నెంబర్ 9 లోని 46 సెంట్లలో బ్రిటిష్ సమాధుల స్థలాన్ని కొంతమంది ఆక్రమించి శాశ్వత భవన నిర్మాణాలు చేపడుతున్నారు. 46 సెంట్లు సమాధి స్థలంలో ఇప్పటికే 27 సెంట్లు ఆక్రమణకు గురైంది. మిగిలిన 19 సెంట్లలో ప్రస్తుతం నిర్మాణ పనులు చేస్తున్నారు. ఈ నిర్మాణాలకు అనుమతులు కూడా లేవు. ఇటీవలే లీగల్‌సెల్ చైర్మన్, పురావస్తు శాఖ సిబ్బంది స్థలాన్ని సందర్శించి, మున్సిపల్ అధికారుల సహకారంతో తుప్పలు డొంకలతో ఉన్న స్థలాన్ని క్లీన్ చేయించారు. సమాధి స్థలాన్ని కాపాడాల్సిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఆక్రమణలు తొలగించాల్సిన యంత్రాంగం మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఇది కేవలం సమాధులున్న స్థలం మాత్రమే కాదు. దీనికొక చరిత్ర ఉంది. అల్లూరి సీతారామరాజు బ్రిటీషు వారికి వ్యతిరేకంగా సాగించిన మన్యం పోరాటంలో చనిపోయిన పోలీసుల శవాలను నాటి కలెక్టర్ రూథర్‌ఫర్డ్, సీతారామరాజు నాయకత్వంలోని మన్యం వీరులకు కప్పం కట్టి అక్కడ పూడ్చిపెట్టారు. ఇలాంటి చారిత్రక స్థలాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిహ్నాలుగా వున్న ఈ బ్రిటీషు సమాదుల స్థల ఆక్రమణలు తొలగింపునకు తక్షణ చర్యలు చేపట్టాలి. ఆక్రమణదారులు, వారికి సహకరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

బ్రిటిష్ సమాధుల స్థలం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, పోరాట చిహ్నంగా అక్కడ పార్కుగా అభివృద్ధి చేయాలి. స్థల వివాదం కోర్టులో ఉండగా నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధం. ఆక్రమణలు తక్షణమే తొలగించాలని కోరుచున్నాము. కోట్లు విలువైన ప్రభుత్వ స్థల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**అభివందనములతో...**

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి

**<u>గమనిక :</u>– ఇందువెంట అవసరమైన అధికారిక ఉత్తర్వులను జతపరుస్తున్నాను.**

Fax .23241614

File No.REV02-SPDN0READ/55/2023-SA-TAHOFF-NRPM

**Computer No:** 21206 **File No:** REV02-SPDN0READ/55/2023-SA-TAHOFF-NRPM
01/03/2023

ఆ.క.నెం.193/2023/సి.న/01.03.2023

తహసీల్దార్ వారి కార్యాలయం,
నర్సీపట్నం.

శ్రీ తహసిల్దార్ (FAC), నర్సీపట్నం వారి కార్యవర్తనములు; నర్సీపట్నం మండలము

ప్రస్తుతం: శ్రీ హెచ్.అన్నాజీరావు.,

విషయం:- స్పందన- అనకాపల్లి జిల్లా- నర్సీపట్నం డివిజన – నర్సీపట్నం మండలం – నర్సీపట్నం గ్రామము - Action Against Land Grabbing కొరకు పెట్టుకున్న అర్జీపై దర్యాప్తు చేసి – నివేదిక – సమర్పించుట – గురించి.

చదువుము: శ్రీ గోల్లు గురుబాబు, నర్సీపట్నం గ్రామము, నర్సీపట్నం మండలం వారి స్పందన అర్జీ నెం ANPL202302201866 తేది;20.02.2023.

ఉత్తర్వులు:-

పై సూచికలలో మీరు స్పందన లో పెట్టిన అర్జీ నెంబర్లు ANPL202302201866 ను పరిశీలించడ మైనది. సదరు అర్జీ లో నర్సీపట్నం గ్రామములో Action Against Land Grabbing అర్జీ పెట్టి యున్నారు.

2. సదరు స్పందన అర్జీననుసరించి నర్సీపట్నం గ్రామములో దర్యాప్తు చేయగా అర్జీధారులైన శ్రీ గొల్లు గురుబాబు వారు నర్సీపట్నం మండలం నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలో సర్వే నెంబర్ 9 లో ఎ.0.46 సెంట్లు భూమి అన్యాక్రాంతము చేస్తున్న చారిత్రక ఆధార ప్రాముక్యత గల ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించమని మరియు నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణ చేబడునున్న సందర్భము లో భాగంగా ఈ అన్యాక్రాంతము అయిన స్థలములో ఆక్రమణలు తొలగించమని అర్జిలో కోరియున్నారు.

3. సదరు అర్జీలో తెలిపిన విషయం నర్సీపట్నం మునిసిపాలిటీ పరిదిలో బలిఘట్టం రెవిన్యూ గ్రామములో సర్వే నెం.9 డైగ్లోట్ ప్రకారము పూర్తి విస్తీర్ణం ఎ 0.46 సెంట్లు భూ స్థితి గొరిల దొడ్డి గా (ప్రభుత్వ పోరంబోకు– G.P) గా కలదు. గతం లో సదరు భూమి నందు అక్రమణ విషయమై దర్యాప్తు చేయగా సదరు విషయమై 2011 సంవత్సరంలో M/s Motor Works Union వారు శ్రీ గౌరవ హై కోర్ట్ నందు W.P.No.33212/2011 తో కేసు వేయగా ప్రస్తుతం సదరు కేసు పెండింగ్ లో వున్నది.

4. కావున ప్రస్తుతం నర్సీపట్నం మండలం మున్సిపాలిటీ అయినందున, సదరు భూమి రెవిన్యూ రికార్డ్స్ దాఖలా సర్వే నెంబర్ మున్సిపాలిటీ పరిధి బలిఘట్టంలో ఉన్నందున, సదరు మున్సిపాలిటీ నందు ప్రస్తుతము ప్రధాన రహదారి విస్తరణ జరుగుచున్నందున, సదరు రహదారి విస్తరణ సమయం లో Municipal Commissioner వారితో కలసి సదరు అక్రమణ లను తొలగించబడునని తెలియజేయుట మైనది. మరియు సదరు విషయమై ప్రస్తుతం శ్రీ గౌరవ హై కోర్ట్ నందు W.P.No.33212/2011 తో కేసు పెండింగ్ లో వునందున, సదరు కోర్ట్ వారి ఉత్తర్వుల ననుసరించి తదుపరి చర్య గైకొన బడునని తెలియ జేయుట మైనది.

H Annaji Rao
తహసిల్దార్,
నర్సీపట్నం.

[redacted] జిల్లా.
[redacted] సమర్పించడ మైనది.
[redacted] సమర్పించడ మైనది.

# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

నుండి,
ఆర్. ఫల్గుణ రావు, M.A., B.Ed., M.Phil.,
సహాయ సంచాలకులు(సాం.),
పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ,
విశాఖపట్నం-17.

వరకు,
1) రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్,
నర్సీపట్నం.

2) మున్సిపల్ కమిషనర్,
నర్సీపట్నం మున్సిపాలిటీ.

3) తహశీల్దార్,
నర్సీపట్నం.

4) స్టేషన్ హౌస్ ఆఫీసర్,
నర్సీపట్నం పోలీస్ స్టేషన్.

ఫైల్ నెం. ARCMSM-TECH0PRMO/12/2025,తేది.29-07-2025

అర్యా,

విషయము:- పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ, విశాఖపట్నం - అనకాపల్లి జిల్లా వారసత్వ సంపద అ...న బ్రిటిష్‌సైనిక అధికారుల సమాదులు, బలిగట్టం గ్రామము, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా వద్ద అక్రమణలను తొలగించి భవిష్యత్ తరాల కొరకు రక్షించ కోరుట గురించి.

సూచిక :- శ్రీ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్ )- కం- ఛైర్మన్, మండల లీగల్ సర్వీస్ కమిటీ నర్సీపట్నం వారి లేఖ తేదీ.26-07-2025.

*****

పై సూచికను అనుసరించి తమకు తెలియజేయునది ఏమనగా, 2010వ సంవత్సరంలో తహశీల్దార్, నర్సీపట్నం మండలం వారు బలిగట్టం గ్రామము నర్సీపట్నం మండలంలో ఉన్న బ్రిటిష్ సైనిక అధికారుల సమాధులు ఉన్న సర్వే నెంబరు 9లో ఎకరాలు0.19సెంట్స్ ను ప్రభుత్వ భూమిగా తెలియజేస్తూ వాటి బౌండరీ వివరాలను ప్రాహారం మరియు స్కెచ్ మేప్ లో పొందుపరచి బ్రిటిష్ సైనిక అధికారుల సమాధుల పరిరక్షణ కొరకు పురావస్తు శాఖ వారికి ఇచ్చారు. ప్రభుత్వము బ్రిటిష్ సైనిక అధికారుల సమాదులు పరిరక్షించుటకు G.O.Ms.No.6, Youth Advancement, Tourism and Culture (PMU) Department dated 05-01-2011 ఇచ్చియున్నారు.

తరువాత కాలంలో R&B రోడ్ వైపున సర్వే నెంబరు 9లో కొన్ని ఆక్రమణలను తొలగించారు. అందువలన వారసత్వ స్థలం అయిన బ్రిటిష్ సైనిక అధికారుల సమాదులను సందర్శించుటకు రోడ్డు వైపున విశాలంగా సందర్శకులు వచ్చుటకు అనువుగా ఉన్నది. ఈ బ్రిటిష్ సైనిక అధికారుల సమాదులు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంతో ముడి పడి ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్ లో 1922 సెప్టెంబరు 24 న దామనపల్లి ఘాట్ వద్ద మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సేన బ్రిటిష్ సైనిక అధికారులపై అకస్మాత్తుగా దాడి చేసింది. ఈ యుద్ధంలో కర్నల్ నేవెల్లి హైటర్, క్రిస్టోఫర్ విలియం స్కాట్ కోవార్డ్ అనే ఇద్దరు బ్రిటిష్ అధికారులు మరణించారు. ఈ సంఘటన బ్రిటిష్ పాలకులకు హెచ్చరికగా నిలిచి గిరిజనుల సాహసానికి చిహ్నంగా నిచిచింది. ఈ ఘాట్ యుద్ధం అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం నర్సీపట్నంలో ఇద్దరు అధికారులకు సమాధులు నిర్మించింది. వీటికి అనుకొని 1849 జనవరి 30న మరణించిన బ్రిటిష్ అధికారి గిబ్బన్ సమాధి కూడా ఉన్నది. అందువలన ఆంధ్ర స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఈ సమాధులు సాక్ష్యాలుగా నిలుస్తున్న చారిత్రక అవశేషాలు. కావున అన్యాక్రాంతం కాకుండా వీటిని సంరక్షించవలసి ఉన్నది.

.ఇటీవల 10-07-2025 న నేను (అసిస్టెంట్ డైరెక్టర్, రాష్ట్ర పురావస్తు శాఖ, విశాఖపట్టణం), సివిల్ జడ్జి సీనియర్ డివిజన్, నర్సీపట్నం వారు మరియు మున్సిపల్ కమిషనర్ నర్సీపట్నం వారు సంయుక్తంగా PLC.No.3 of 2025లో భాగంగా బ్రిటిష్ సైనిక అధికారుల సమాదులును తనిఖీ చేయగా నర్సీపట్నం R&B రోడ్డు వైపున ఏవిధమైన ఆక్రమణలు జరగలేదు. గతంలో ఈ ప్రదేశంలోనే అక్రమణలు తొలగించారు. కాని, గత ఐదు రోజుల నుండి

R.C No.145
Date: 30-7-25

కొందరు గుర్తి తెలియని వ్యక్తులు గతంలో అక్రమణలు తొలగించిన ప్రాంతంలో మరలా అక్రమ నిర్మాణాలు చేబడుతున్నారు. దీని వల్ల మాన్యుమెంట్ వ్యూ ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. బ్రిటిష్ సైనిక అధికారుల సమాధులు ఉన్న ఎకరాలు0.19సెంట్లను ఆనుకుని R&B రోడ్డు వైపున ఉన్న ఈ స్థలము బ్రిటిష్ సైనికాధికారుల సమాధులకు చెందినది కావున పురావస్తు శాఖ పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర పురావస్తు శాఖ ఒక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విభాగము. ఈ బ్రిటిష్ సైనిక అధికారుల సమాదులును భవిష్యత్ తరాలకు మరియు నర్సీపట్నం ప్రాంతవాసులకు గొప్ప వారసత్వ సంపదగా వుంచి పరిరక్షించుటకు తగు చర్యలు చేపడుతుంది.

కావున, తక్షణము బ్రిటిష్ సైనిక అధికారుల సమాదులు ఉన్న ఎకరాలు0.19సెంట్లను ఆనుకోని R&B రోడ్డు వైపున ఇటీవల చేస్తున్న అక్రమణలను తొలగించి, భవిష్యత్ తరాలకు ఈ చారిత్రక సాక్ష్యాలను అందించుట కొరకు ఫెన్సింగ్ వేయుటకు వీలు కల్పించవవసినదిగా కోరుచున్నాను.

ఆర్. ఫల్గుణ రావు
సహాయ సంచాలకులు(సాం.)

కాపీ టు

1. ది కమిషనర్, పురావస్తు మరియు
ప్రదర్శన శాలల శాఖ, విజయవాడ వారికి తగు చర్యల నిమిత్తము.

2. సీనియర్ సివిల్ జడ్జి, కం చైర్మన్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ,
నర్సీపట్నం తగు సమాచారం నిమిత్తం.

From,

# GOVERNMENT OF ANDHRA PRADESH

R. Phalguna Rao,
Assistant Director(Tech.),
Archaeology & Museums dept..
Visakhapatnam-17.

To,
The District Collector &
Megistrate,
Anakapalli,
Anakapalli District.

Madam,

**File No.Tech/12/2025,Date.26-07-2025**

Sub.: Archaeology & Museums dept., Visakhapatnam- Tombs of British Soldiers, Baligattam (V) Narsipatnam (M) Anakapalli District - Heritage Site Proposed for Protection under The Ancient and Historical Monuments and Archaeological Sites and Remains Act 1960 – Request to provide Boundary particulars and to issue necessary instructions to stop the illegal encroachments- Reg.

Ref :1. G.O.Ms.No.6,TAT&C(PMU)dept. Dt.05-01-20211.
2. Lr.Rc.No.04/2025G1,dated 01.05.2025 from Municipal Commissioner, Narsipatnam, Anakapalli District.
3. File no.12/2025 dt.24-[illegible]-2025 from AD. Archaeology, Visakhapatnam to Municipal Commissioner, Narsipatnam
4. This office File No.Tech/12/2025-Date.16-07-2025.

*****

I invite your kind attention to the reference 1st cited, that three Tombs of Graves of British Soldiers i.e. Colnel Neyvelli Hyter, Christopher William Scott Coward and Captain Gibson are located in Baligattam Village, Narsipatnam Mandal, Anakapalli District and these three tombs have been notified under sub Section 1 of Section 4 of The Andhra Pradesh Ancient and Historical Monuments and Archaeological Sites and Remains Act, 1960 for protection in combined Andhra Pradesh on 05-01-2011 with an extent of Acres0.19cents. but Gazette Notification of 4(1) Notification was not released.

**Two among three tombs are Historically have significance and connected with the Indian Independence struggle specially with Manyam Vierudu Alluri Sitaramaraju.** On 24th September 1922, at Damanapalli Ghat, Alluri's guerrilla forces launched a sudden ambush attack against the British troops. in this encounter, two British officers - Colonel Nevellie Hayter and Christopher William Scott Coward were killed. This incident served as a powerful warning to the British empire and remains a proud symbol of tribal courage.

In the year 2011, Archaeology and and Museums Department, Government of Andhra Pradesh have been proposed this Heritage site for protection with an extent of Acres0.19cents, only after received Boundary particulars from Tahsildar, Narsipatnam in 2011. and in the proforma given by the then Tahsildar, it is clearly mentioned that Acres0.19cents are belongs to Government Land.

In the reference 2nd cited, The Municipal Commissioner, Narasipatnam, Anakapalli District wrote a letter to this office and requested to take measures to protect the Historical heritage site i.e. three tombs of British soldiers located in Sy.No.9 with an extent of Acres0.19cents in the Jurisdiction of Narsipatnam Municipality. Further He mentioned that a **PLC No.3 of 2025 case was filed by Sri P.V.**

Satyanarayana Rao, Journalist in the Mandal Legal Services Committee cum Senior Civil Judge Court at Narsipatam for protection of this heritage site. In the reference 3rd cited, I requested the Municipal Commissioner, Narsipatnam to fence the proposed protected British tombs.

In the year 2011, due to non-release of Gazette Notification of 4(1) Notification, in the reference 4th cited on 16.07.2025, I requested Tahsildar, Narsipatnam to provide Boundary particulars and Sketch map of heritage site to send protection proposals to the Commissioner, Archaeology dept.

Now, on 24-07-2025 some unknown persons do encroachments at the tombs of British Soldiers heritage site and tied a green mat barricade across the heritate site located at Baligattam Village, Narsipatnam Mandal, Anakapalli District. **Hence, I request you Madam, kindly issue instructions to the Tahsildar, Narsipatnam to give boundary particulars of tombs of British soldiers and necessary instructions to the officers concerned to stop the encroachments at the Historical heritage site i.e. tombs of British Soldiers for posterity.**

This is submitted for information and furtherinstructions.

Enclosed
References

Yours faithfully

R.Phalguna Rao

Assistant Director(Tech.)

Copy to

1. The Commissioner, Archaeology dept. for necessary action.
2. The Senior Civil Judge, Narsipatnam for information.